అధైర్య పడొద్దు పార్టీ అండగా ఉంటుంది

బీఆర్ఎస్‌నాయకుడు శివశంకర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

- **శివశంకర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 16: తెలకపల్లిలో కొనసాగుతున్న తాడూరు జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినీ తరు పు మాట్లాడగా తప్పుడు కేసును బనా యించిన బీఆర్ఎస్ నాయకుడు శివశంకర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. అధైర్యపడొద్దని పార్టీ అండగా ఉంటుందన్నారు. అసౌకర్యాలతో అస్వస్థతకు గురైనా ప్రశ్నించే హక్కు అందరికీ ఉంటుందని, అంతమాత్రాన తప్పుడు కేసు బనాయించి బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. అక్రమ కేసులపై పార్టీ పరంగా పోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు.

ప్రతిభ విద్యార్థి జ్ఞానాభివృద్ధికి దోహదం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

అచ్చం పేట టౌన్, ఫిబ్రవరి 16: ప్రతిభా పరీక్షలు విద్యార్థి జ్ఞానా భివృద్ధికి దోహదపడు తుందని జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్య క్షుడు జె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆదర్శ పాఠశాల ఆవర ణలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీపరీక్ష కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభా పరీ క్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి 350మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంఈవో బషీర్ అహ్మద్, బుచ్చయ్య, విష్ణుమూర్తి, హెచ్ఎం బాలస్వామి, టీపీటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు భాస్కర్, ఉపాధ్య క్షుడు ఉషన్న, పర్వ తాలు, కార్యదర్శి అజహర్, డివిజన్ కమిటీ నేతలు కుర్మయ్య, నిఖిల్, రాజు, ప్రశాంత్, రమేష్, జేమ్స్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

స్వయంపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 16: విద్యార్థులకు విభిన్న నైపుణ్యాలను పెంపొందించడానికి అవకాశాలను పాఠశాల స్థాయిలోనే ఉపా ధ్యా యులు కల్పిస్తూ సృజనాత్మకతతో కూడిన నాయకత్వ లక్షణాలు వారి భవి ష్యత్ జీవిత విజయానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని డీఈవో ఏ.రమేశ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరు పుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపా ధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, ఎంఈవో భాస్కర్ డ్డి, ప్రిన్సిపాల్ వి.రాధా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉపాధ్యాయులు

కొల్లా పుల్ రూరల్, ఫిబ్రవరి 16: పట్టణంలోని జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న గన మోని కౌశిక్ అనే విద్యార్థి ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఆదివారం విద్యార్థి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ సందర్భంగా నాయకులు బి.నారాయణ మాట్లాడుతూ.. దోషులను కఠినంగా శిక్షించాలని, అలాగే కౌశిక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శులు కే. శంకర్,మహేష్ బాబు, జన విజ్ఞాన వేదిక డివిజన్ అధ్య క్షుడు ఎండీ మహ ముబ్, రబ్బాని పాషా, వేణుమాధవ గౌడ్, కురుమయ్య, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ బాధితులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

చారకొండలో దీక్షలో బైపాస్ బాధితులు

చార కొండ, ఫిబ్రవరి 16: జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారి విస్తర ణలో భాగంగా బైపాస్ నిర్మాణంలో నిరు షేల ఇండ్ల కూల్చేసి బాధితులను అధికారులు రోడ్డున పడేశారని సీపీఎం, సీపీఐ జిల్లా నేతలు బాలస్వామి, శ్రీనివాసులు అన్నారు. బైపాస్ బాధి తులకు ప్రభుత్వం న్యా యం చేయాలని చేప ట్టిన దీక్షలు ఆదివారంతో ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలా మంది నిరు షేల ఇండ్లను ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే దౌర్జన్యంగా పోలీసులు, అధికారుల భారీ మోహరింపు మధ్య ఇండ్లు నెలమట్టం చేశారన్నారు. తమ ఇండ్లలో ఉన్న సామాన్లను కూడా తమకు దక్కనివ్వకుండా ఇష్టానుసారంగా అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. బాధి తులకు ఇంటి స్థలంతోపాటు ఇండ్లు నిర్మించి ఇచ్చిపరి హారం రూ. 50లక్షలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం బాధితులతో కలిసి తాసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో బాల్‌నారి, విజయ, సుమతమ్మ, బాలమ్మ, అలివేలు, చిట్టెమ్మ, లాలమ్మ, అన సూయమ్మ, కృష్ణయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
తేది:15-02-2025
సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్షయింటు శ్రీమతి బండారు నందిని భర్త బండారు అనిల్‌రెడ్డి, నివాసం ఇంటి నెం. 3-98, పులిజాల గ్రామం, అచ్చంపేట మండలం గారు, అచ్చంపేట టౌన్‌లో గల సర్వే నం. 23/అ1, 23/అ2, ప్లాట్ నెం. 16, విస్తీర్ణం 161.00 చ॥ గల ప్లాటును దాన సెటిల్ మెంటు దస్తావేజు నెం. 3449/2017, తేది: 04-08-2017 ద్వారా పొందినారు. అట్టి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు 3370/2006, తేది. 29-12-2006 గలది, తేది. 11-02-2025 రోజున నా క్షయింటు ఆర్.టి.సి బస్సులో పులిజాల గ్రామం నుండి అచ్చంపేటకు వెళ్ళుచుండగా పోయినది. ఒకవేళ సదరు డాక్యుమెంటు అసలు దస్తావేజు ఎవరైన కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ దిగువ సంతకందారుని వద్ద సంప్రదించగలరు.
జి. రాజేందర్, అడ్వకేటు,
అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్: 9440231223

పది పరీక్షలకు.. పదిలమైన ప్రణాళిక

- **మెరుగైన ఫలితాల కోసం విద్యాశాఖ కసరత్తు**
- **వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా అడుగులు**
- **10/10 జీపీఏ సాధిస్తే ఫోన్ అందిస్తానని కలెక్టర్ ప్రోత్సాహం**

పదోతరగతి విద్యార్థినులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ (ఫైల్)

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 16: పదో తరగతి పరీక్షలకు జిల్లాలో విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ప్రణా ళికను రూపొందిస్తున్నారు. బాగా చదివి తల్లిదండ్రులు, జిల్లాకు పేరు తీసుకొచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. శ్రమ ఆయుధమైతే విజయం మీ సొంతమవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్, డీఈవో రమేశ్ తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సూచిస్తున్నారు. పదో తరగతి పరీక్షలు వస్తున్నాయంటేనే విద్యార్థుల్లో ఏదో భయాం దోళన. విద్యార్థులు ఎలాంటి భయాం దోళనకు గురికాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణా ళిక తయారు చేసుకోవడం వల్ల ప్రశాంత వాతావర ణంలో పరీ క్షలు రాయడంతోపాటు మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి వీలుంటుంది. ఈ దిశగా కలెక్టర్ సంతోష్, డీఈవో రమేశ్‌కుమార్ జిల్లావ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, ఉపా ధ్యా యులతో చర్చించి ఉత్తీర్ణత శాతం పెంచేలా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలనే అంశాలపై సమీక్షా సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తూ సబ్జెక్ట్ ఉపాధ్యా యులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అంతేకాకుండా కలెక్టర్ సంతోష్ పాఠశాలల సందర్శన సందర్భంగా పదో తరగతి ఫలి తాల్లో 10/10 సాధించిన విద్యార్థులకు మొబైల్ ఫోన్లను అంద జ్ఞోనని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో నెల కొన్న సమస్యలు, భయాందోళనలు పోగొట్టేలా పలు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు.

తల్లిదండ్రులతో సమావేశం..

ప్రధా నోపాధ్యా యులు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధా నోపాధ్యా యులు, ఉపా ధ్యా యులతోపాటు తల్లిదండ్రుల బాధ్యతను విద్యార్థులకు ఇంటి వద్ద చదివేందుకు వాతావరణం కల్పించాలని వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాయంత్రం వేళలో వివిధ రకాల వేరుసెనగ పప్పు దినుసులతో కూడిన బలవర్ధక మైన స్నాక్స్ ను అందజేయడంతో విద్యార్థులు వందశాతం లక్ష్యం ఛేదించేందుకు సబ్జెక్టు ఉపాధ్యా యులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్న తాధికారులు టీశాట్, డిజిటల్ మాధ్యమాల్లో పరీ క్షలపై అవగాహన కల్పిస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు సమయపాలన, ఏకాగ్రతతో చదివి పరీ క్షలకు సిద్ధమ య్యేలా చేయడం, పరీక్షలంటే భయపడటం కాకుండా, బాగా చదివిన వాళ్లు, తప్పనిసరిగా బాగానే రాస్తారని, విద్యార్థులందరూ విజయం సాధించేలా ఉపా ధ్యా యులు చర్యలు తీసుకుంటున్నారు.

విద్యాశాఖ అధికారులు అవగాహన..

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలి తాలు సాధించేలా ప్రధా నోపా ధ్యా యులు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు చేపట్టాల్సిన చర్యలపై డీఈవో రమేశ్‌కుమార్ ప్రతిరోజూ జిల్లాలోని ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి ఎప్ప టి కప్పు డు సమావేశాలు నిర్వహిస్తూ వందశాతం ఉత్తీర్ణతపై దిశానిర్దేశం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలలను సందర్శిస్తూ పదోతరగతి విద్యార్థులతో తరచూ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిండం, సత్ఫలి తాలను పొందేలా పక్కప్రణా ళికలు అమలు చేస్తున్నారు. రోజువారీగామాదిరి పరీ క్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు వార్షిక పరీక్షలకు సంసిద్ధం అవుతున్నారు.

- ఈ నెల 20 నుంచి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు.
- మార్చినెల 6నుంచి 15వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.
- మార్చి మాసం 21నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి.
- సెప్టెంబర్ 10నుంచి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నిత్యం ఉదయం 8:00 నుంచి 9:00 గంటల వరకు, సాయంత్రం 4:15నుంచి 5:15గంటల వరకు ప్రత్యేక తరగ తులు నిర్వహిస్తున్నారు.
- స్థా యిలు వారీగా విద్యార్థులను సమూ హాలుగా విభజించి రోజువారి లక్ష్యాలతో బోధించాలని ఉపాధ్యా యులు పదో తరగతి విద్యార్థులను దత్తత తీసు కొని నిత్యం తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విద్యార్థులు చదివేలా బాధ్యత తీసుకోవాలని,ప్రత్యేక తరగ తుల నిర్వహణ ద్వారా ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతిలో విషయాన్ని వివరించడం, అవగాహన కల్పించడం, మరుసటి రోజు ఉదయాన్నే స్లిప్ టెస్ట్ నిర్వహించి మూల్యాంకనం చేసి విద్యార్థుల తప్పులను సరిదిద్దాలని సూచిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.

మెరుగైన సాధనే లక్ష్యం..

గతంలో పాఠ్యాంశాలను బోధించనప్పటికీ ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో ఉపా ధ్యా యులు ప్రతిరోజు విద్యార్థులకు వివరిస్తూనే లక్ష్యసా ధనకు అడుగులు వేస్తున్నారు.

మెరుగైన ఫలి తాలు సాధించేందుకు కృషిచేస్తామని ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యా యులు వివరిస్తున్నారు.

ప్రతిరోజు ప్రత్యేక తరగ తులు నిర్వహిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించి పరీ క్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తూ అలాగే పరీక్ష పేపర్లు ఏ విధంగా వస్తాయో, ముఖ్య మైన ప్రశ్నలకు జవాబులను చెబుతూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచే దిశ పాఠశాలలో ఉపా ధ్యా యులు కృషి చేస్తున్నారని పరీక్షలకు హాజరయ్యే వివరిస్తున్నారు.

పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నాం

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించి పరీ క్షలకు ఎలా సన్నద్ధం కావాలని బోధిస్తున్నాం. పరీ క్షల భయాన్ని పోగొట్టి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా హాజరు కావాలో వివరిస్తూనే, సబ్జెక్టుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించి, పదోతరగతి ఫలి తాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగ తులతో కృషి చేస్తున్నాం

– యస్‌కే స్టెల్లా, ఉపాధ్యాయురాలు, మన్ననూర్

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పరీక్షా పత్రాలను అవగాహన చేసు కొని ప్రణా ళికాబద్ధంగా చదవాలి. చదివిన విషయాలను రివిజన్ చేసు కోవాలి. ఎప్ప టికప్పుడు సందేహాలను నివృత్తి చేసు కోవాలి. పరీక్షలో సబ్జెక్టుకు 80మార్కులకు ఒకే పేపర్ నిర్వహించనున్నాం. ఇప్పటికే నిర్వహించిన మాదిరి పరీక్షా పత్రాలను అధ్యయనం చేస్తూ ప్రణాళికబద్ధంగా విద్యార్థులు సిద్ధం కావాలి. సమయాన్ని సద్వినియోగం చేసు కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. విద్యార్థులు మంచిగా పరీ క్షలు రాసి వందశాతం ఫలి తాలు సాధించాలి.

– రమేశ్ కుమార్, డీఈవో నాగర్‌కర్నూల్ జిల్లా

బాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

ఊర్కొండ, పిబ్రవరి16: బాల్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పపా హోడు చెందిన తలసాని బాల్‌రెడ్డి వారం రో జుల క్రితం బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గత వారం రోజులక్రితం చని పోగా నేడు దశదిన కార్యక్రమం గ్రామంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై మృతిడి చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

భూమిలేని పేదలకు రూ. 12వేలు ఇవ్వాలి

మాట్లాడుతున్న కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ

నాగర్క ర్నూల్ టౌన్, ఫిబ్రవరి 16: భూమిలేని నిరుపేదలందరికీ రూ. 12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షురాలు పద్మ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రెండున్నర లక్షల కోట్లు అవసరం కాగా కేవలం రూ. 86కోట్లు కేటా యించి పేదలకు అన్యాయం చేసిందన్నారు. సమావేశంలో జిల్లా అధ్య క్షుడు ఆంజనే యులు, ప్రధాన కార్యదర్శి నర్సింహ తదితరులు ఉన్నారు.

నేడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వృక్షార్చన

కల్వకుర్తి, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు హాజరుకావాలని పిలు పునిచ్చారు.

శతాధిక వృద్ధురాలు మృతి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 16: మండలానికి చెందిన శతాధికవృద్ధురాలు ఆదివారం మృతి చెందారు. గ్రామానికి చెందిన దానం కాశమ్మ (102) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె వారంరోజుల క్రితం అస్వస్థతకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులలో విషాదం నెల కొన్నది. ఆమె మృతిపై స్థానికులు సంతాపం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోడేరు, ఫిబ్రవరి 16: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మండలంలోని కోడేరు, కొండ్రావుపల్లి, జనుంపల్లి, మైలారం గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. కొండ్రావుపల్లిలో ఎస్సీస బ్లాన్ కింద మంజూ ర్తై రూ. 50ల క్షలతో సీసీరోడ్ల ముర గాల్వల నిర్మాణం, కోడేరులో రూ. 51లక్షలతో సీసీరోడ్లు మురు గాల్వలు అండర్ డ్రైనేజీ, మైలారంలో రూ. 2కోట్లతో సీసీ రోడ్లు బీటీ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నెల కొన్న మౌళిక వస తు లు కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త రాంమోహన్ రావు, విండో డైరెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రావు, వేణుగోపాల్‌యాదవ్, అబ్దుల్‌కరీం, జగదీశ్వర్‌రావు, ఎంపీడీవో శ్రావ ణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్లు నిర్మాణం కోసం భూమి పూజ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషొద్దీన్

పెంట్లవెల్లిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చారకొండ, ఫిబ్రవరి 16: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శంషొద్దీన్ అన్నారు. ఆదివారం మండలంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రోజు రోజుకు సైబర్ నేరాలు పెరి గిపో తున్నాయని అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా మొబైల్ యాప్‌లో ఆన్‌లైన్ రుణాలుకూడా తీసు కోవొద్దన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏలాంటి సమస్యలు వచ్చిన 100కు ఫోన్ చేయాలని లేదా పోలీసులకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంట్లమండలంలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి16: మండలంలోని పోలీస్‌స్టేషన్ ఆవర ణలో ఆదివారం ప్రధాన రహదారి సమీపంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై ఎస్సై రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలతోపాటు, దొంగతనాల నివార ణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు తమ మొబైల్‌కు ఫోన్ బ్యాంక్ ఖాతాకు సంబంధించి ఓటీపీ చెప్పమంటే వివరాలు ఇవ్వొద్దన్నారు. ఏఎస్సై వెంకట్‌రెడ్డి పోలీస్ సిబ్బంది రాజన్‌గౌడ్, విష్ణుమూర్తి, శ్రీనివాసులు, అరవిందర్‌రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తప్పడు కేసును ఎత్తివేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 16: శివ శంకర్‌పై తప్పు డు కేసును ఎత్తివేయాలని స్వేరోస్ జిల్లా నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ సమావేశ హాల్‌లో స్వేరోస్ జిల్లా నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి మండలంలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలలో కొద్దిరోజుల కిందట ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిసి పరామర్శించేం దుకు వెళ్లిన స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌పై తప్పుడు ఆరోప ణతో కేసు వేసినందుకు ఖండిస్తునమన్నారు. విద్యార్థుల

సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడ్డ స్వేరోస్ నాయకులపై తప్పుడు కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు మోహన్, కోశాధికారి బొల్లె రమేశ్, కృష్ణ, సంప తకుమార్, మల్లేశ్, రాము, కాసీం, రాజు, వీరస్వామి, రమేశ్, రాజ శేఖర్ పాల్గొన్నారు.

1500కిలోల బెల్లం, 50కిలోల ఆలం పట్టివేత

ఎస్టీఎఫ్ టీం అదుపులో బెల్లం సరఫరా నిందితులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 16: ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వంగూర్ మండలం తిరుమలగిరి తండా వద్ద ఎస్టీఎఫ్ బీ టీం ఆదివారం 1500 బెల్లం, 560కిలోల ఆలంతోపాటు 10 లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. బెల్లం, ఆలంను తరిలిస్తున్న అశోక్ లీలాండ్ మినీ లారీని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు లారీలో నాటుసారాకు ఉపయోగించే బెల్లం వస్తుందనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ సీఐ భిక్షారెడ్డి, ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో ఎక్సైజ్ టీం నిఘా వేశారు. అనుమానాస్పదంగా వస్తున్న మినీలారీని ఆపి సోదాలు నిర్వహించారు. సోదాలలో భాగంగా లారీలో బెల్లం, ఆలం ఉన్నట్లు గుర్తించారు. లారీని స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. వాటిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు రమేశ్, శ్రావణ్, లక్ష్మణ్‌ను అరెస్ట్ చేసి ఎక్సైజ్ సీఐకి అప్పగించినట్లు సీఐ భిక్షారెడ్డి చెప్పారు.

వ్యక్తిని కిడ్నాప్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

లింగాల, ఫిబ్రవరి 16: మండలంలోని క్యాంప్ రాయవరం గ్రామానికి చెందిన నాగరాజును గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. అచ్చంపేట సీఐ రవీందర్ తెలి పిన వివరాలిలా.. క్యాంప్ రాయవరం గ్రామానికి చెందిన నాగరాజు తల్లి ఉసేనమ్మ, చిన్నాన్న నాగరాజుతో కలిసి గ్రామానికి సమీపంలో ఉన్న తన మామిడి తోటలో ఉన్నట్లు తెలిపారు. కాగా నలుగురు వ్యక్తులు ఇన్నోవ వాహనంలో తోట దగ్గరకు వచ్చి మేము పోలీసు వాళ్లమని తీసు క్లెనట్లు తెలిపారు. కాగా ఇతను నకిలీ ద్రువపత్రాలు సృష్టించినట్లు గద్వాలలో కేసున మోదైనట్లు తెలిపారు. విచారణ నిమిత్తం గద్వాల పోలీసులే తీసుకెళ్లి విచారిస్తున్నట్లు తెలిపారు. తల్లి ఉసేనమ్మ ఫి ర్యాదు చేయడంతో దర్యాప్తు నిర్వహించినట్లు సీఐ తెలిపారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

తిమ్మా జిపేట, ఫిబ్రవరి 16: మండలంలో 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి వారంరో జులుగా గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీకి సంబంధించిన వివరాలను సోమవారం నిర్వహించనున్న ప్రజావేదిక ద్వారా వెల్లడించనున్నట్లు ఎపీవో సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఈజీఎ స్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరు కావాలని కోరారు.

చౌడేశ్వరి ఆలయంలో మర్రి పూజలు

బిజినేపల్లి, ఫిబ్రవరి 16: మండలంలో చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ డ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు మర్రిని పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బాలస్వామి, శివయ్యాయాదవ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మహేశ్వర్ డ్డి, పులెందర్‌రెడ్డి, పర్వతాలు తదితరులు ఉన్నారు.

ప్రారంభానికి నోచుకోని సబ్‌సెంటర్

బిజినేపల్లి, ఫిబ్రవరి 16: మండలంలోని పాలెంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో ఆరోగ్య